


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం






సంపుటి: 04 సంచిక: 41 శనివారం అక్టోబర్ 17, 2026 వెల: రూ.4.00


# అనారోగ్యాల బారిన పడేస్తున్న కల్తీ పా"పాలు"

# - ప్రజారోగ్యంపై తీవ్ర అనర్థాలు!

**పా'పాల' గుట్టుపై నిఘా ఉమ్మడి నిజామాబాద్**
**నిజామాబాద్ జిల్లాలో కొందరు పాల వ్యాపారులు కల్తీ పాలు తయారు చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.**
**కల్తీ పాలతో ప్రజలకు తీవ్ర అనారోగ్యం కలుగుతుందని తెలిసినా అవి ఏ మాత్రం పట్టనట్లు తమ పని చేసుకుంటూ పోతున్నారు.**
**జిల్లాలో విచ్చలవిడిగా కల్తీపాల తయారీ ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులు తనిఖీలు కరువు.**
**పజారోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు**
**నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కామారెడ్డి.**
**కల్తీ పాలు దండ మూడు పువ్వులు ఆరు కాయలు**





**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

డాక్టర్లు రోజూ గ్లాసెడు పాలు తాగమని చెప్పినా ప్రస్తుతం కొందరు భయపడుతున్నారు. ఏదైనా వేడుకలో వడ్డించే గడ్డ పెరుగును చూసి తినాలా? వద్దా? అని మరికొందరు సంశయిస్తున్నారు. పైసలెక్కువైనా సరే మంచి పాలతో చాయ్ పెట్టమని టీ కొట్టు వద్ద మరి కొందరు అడుగుతున్నారు. ఎందుకీ పరిస్థితి కారణం కల్తీ కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారుల పా'పాలు' అమాయకులు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న

**అనారోగ్యాల బారిన పడేస్తున్న కల్తీ పా"పాలు" - ప్రజారోగ్యంపై తీవ్ర అనర్థాలు!**

అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న కల్తీ పాలు - పాలు తాగమని డాక్టర్లు చెప్పినా భయపడుతున్న జనాలు - నేడు జాతీయ పాల దినోత్సవం సందర్భంగా మన దునియా ప్రత్యేక కథనం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కామారెడ్డి బోధన్ బాల్కొండ కరీంనగర్ నుండి కల్తీ పాలు జోరుగా వస్తున్నాయి. వ్యాపారులు ఇదే అదునుగా తీసుకొని కల్తీ పాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇకనైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. డాక్టర్లు రోజూ గ్లాసెడు పాలు తాగమని చెప్పినా ప్రస్తుతం కొందరు భయపడుతున్నారు. ఏదైనా వేడుకలో వడ్డించే గడ్డ పెరుగును చూసి తినాలా? వద్దా? అని మరికొందరు సంశయిస్తున్నారు. పైసలెక్కువైనా సరే మంచి పాలతో చాయ్ పెట్టమని టీ కొట్టు వద్ద మరి కొందరు అడుగుతున్నారు. ఎందుకీ పరిస్థితి కారణం కల్తీ కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారుల పా'పాలు' అమాయకులు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ద్రవ పదార్థాల అన్నింటిలోకెల్లా దివ్యౌషధంగా పరిగణించే పాల విషయంలో ఊహించని నిజాలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పాలను కల్తీ చేసేవారికి కఠిన శిక్షలు అమలు చేయాలని ఆదేశించినా, అప్పుడప్పుడూ కొందరు కృత్రిమంగా పాలను తయారు చేస్తూ పట్టుబడి శిక్షను సుభవిస్తున్నా, ఈ కల్తీలకు పూర్తిగా అడ్డుకట్ట పడటం లేదు.మనకు తెలియకుండానే రకరకాల కెమికల్స్? మన శరీరంలోకి వెళ్తూ లేనిపోని వ్యాధులకు కారణమవుతున్నాయి. అయినా ఈ పాల కల్తీ తీరుపై సరైన పర్యవేక్షణ ఉండటం లేదు.


మిగతా 2 లో


# స్వీట్ షాపులు, బేకరీలపై ప్రత్యేక తనిఖీలు

**కామారెడ్డి జిల్లా మన దునియా :**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని పలు స్వీట్ షాపులు, బేకరీలలో(స్వీట్ షాప్స్ అండ్ బేకారీస్ ) జిల్లా ఆహార నాణ్యత(డిస్ట్రిక్ట్ ఫుడ్ క్వాలిటీ ) అధికారి జి. విక్రమ్ ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీలు(ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ స్వీట్లు, బేకరీ ఉత్పత్తులపై ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా పలు ఆహార వ్యాపార సంస్థలు ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్,లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. అలాగే పలు పరిశుభ్రత లోపాలు కూడా గుర్తించబడ్డాయి.తనిఖీలలో అనుమానాస్పదంగా ఉన్న ఆహార నమూనాలను అక్కడికక్కడే సేకరించి విశ్లేషణ నిమిత్తం ల్యాబొరేటరీకి పంపడం జరిగిందనీ ఆయన తెలిపారు. పరిశుభ్రత పాటించని,లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేని ఆహార వ్యాపార నిర్వాహకులకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు.ప్రజలు పరిశుభ్రత పాటించే దుకాణాల నుండి మాత్రమే ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలని, అలాగే కొనుగోలు చేసే ముందు లేబుల్స్ ను సరిగ్గా చదివి తెలుసుకోవాలని సూచించడమైనది.



# నగరాభివృద్ధికి ప్రైవేటు పెట్టుబడులు

- బ్యాంకాక్‌లో నిర్మలా సీతారామన్ కీలక ప్రసంగం
- పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రధానంగా చర్చ
- తాగునీటి వసతులకు ప్రైవేటు మూలధనం సమీకరణపై దృష్టి
- ప్రపంచ బ్యాంకు--అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక సమావేశాల సందర్భంగా ప్రసంగం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 16 మన దునియా :**

భారతదేశంలో పట్టణాభివృద్ధి కార్యక్రమాలు, నగరాలకు పెట్టుబడులను ఆకర్షించే విధానాలపై కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రసంగం చేశారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరుగుతున్న ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక సమావేశాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నగరాలను పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు, ప్రైవేటు రంగం కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, ఆర్థిక వనరులను సమర్థంగా వినియోగించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. నగరాభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులను సమీకరించడంలో ప్రైవేటు పెట్టుబడుల పాత్ర కీలకమని ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. రహదారులు, రవాణా వ్యవస్థలు, పారిశుద్ధ్యం, ఇతర పట్టణ సదుపాయాల అభివృద్ధికి భారీగా నిధులు అవసరమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ నిధులతోపాటు ప్రైవేటు మూలధనాన్ని కూడా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, పారదర్శకమైన వ్యవస్థలు, దీర్ఘకాలిక ప్రణాళికలు నగరాల అభివృద్ధికి దోహదపడతాయని భావిస్తున్నారు. ఈ అంశాలపై భారతదేశం అనుసరిస్తున్న పట్టణాభివృద్ధి కార్యక్రమాల ప్రాధాన్యాన్ని నిర్మలా సీతారామన్ వివరించారు.


మిగతా 2 లో

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శనివారం
అక్టోబర్ 17, 2026

# పద్మాజివాడి గ్రామంలో ఘనంగా బతుకమ్మ పండుగ

## బతుకుతో ముడిపడిన పండుగ బతుకమ్మ పండుగ

**మన దునియా**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ పద్మాజివాడి గ్రామంలో ఘనంగా బతుకమ్మ పండుగ గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా ఆడపడుచులందరూ పేర్చి పండుగ బతుకమ్మ పండుగ. ఈ సందర్భంగా చిన్నారి చాకలి హారిని మాట్లాడుతూ తంగేడు. గునుగు. చామంతి. వంటి లభించే పూలతో. బతుకమ్మను పేర్చడం ఈ పండుగలోనే ప్రత్యేకత. ప్రకృతిలోని సాజంగా లభించే పూలకు ప్రాధాన్యమివ్వడం ద్వారా మనుషులు తమ చుట్టూ ఉన్న పర్యావరణంతో ఎంతో సన్నిహితంగా ఉండేవారో . సంప్రదాయం గుర్తుచేస్తుంది. చెరువులు కుంటలు పంట పొలాలు. గ్రామీణ జీవనంతో ముడిపడిన బతుకమ్మ. ఎంగిలిపూల బతుకమ్మగా మొదలై. సద్దుల బతుకమ్మ సంబరాంగ ముగిసే తొమ్మిది రోజుల వైభవం మన సంస్కృతిని చాటి మన బతుకమ్మ పండుగ. చిన్నపెద్ద ఆటపాటలతో ఊరువాడ మారుమోగుతుంది. మహిళాలు ఒక్క దగ్గర చేరి పాటలు పాడడం ఆడడం మహిళలు తమ ఆనందాన్ని కాదు బాధలు ఆశలు ఆకాంక్షలను కూడా పంచుకుంటారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు ఆత్మీయతకు ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పూలను పూజిస్తే ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని నింపుతుందని తెలిపారు చిన్నారులు మహిళలందరూ కుటుంబ సభ్యులకు కలిసి బతుకమ్మ పండుగను సంతోషముగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# బతుకమ్మ వేడుకలకు ముస్తాబవుతున్న బాబాపూర్ గ్రామం

### బాబాపూర్‌లో చెరువు వద్ద లైటింగ్, మొరం ఏర్పాటు.. సర్పంచ్ ఎంఏ.సమీర్‌పై గ్రామస్తుల ప్రశంసలు

**నిజామాబాద్ జిల్లా మన దునియా భీంగల్, అక్టోబర్ 16 :**

కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలందరికీ పండుగ వేడుకల్లో సౌకర్యాలు కల్పించే దిశగా బాబాపూర్ గ్రామ సర్పంచ్ ఎంఏ.సమీర్ చేపట్టిన ఏర్పాట్లపై గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.భీంగల్ మండలం బాబాపూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలను పురస్కరించుకుని చెరువు వద్ద ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాక్టర్‌తో మొరం పోయించి పరిసరాలను సిద్ధం చేశారు.బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో వేడుకలు జరుపుకునేందుకు వీలుగా ఈ ఏర్పాట్లు చేపట్టారు. పండుగ వేళ గ్రామ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, అందరూ కలిసి వేడుకల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కులమతాలకతీతంగా గ్రామ అభివృద్ధి, ప్రజల సౌకర్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని పేర్కొంటున్నారు.ఈ ఏర్పాట్లలో ఉప సర్పంచ్ గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి సంతోష్, కారోబార్ ఇమ్రాన్ పాల్గొన్నారు.



# అనారోగ్యాల బారిన పడేస్తున్న కల్తీ పా"పాలు"

# - ప్రజారోగ్యంపై తీవ్ర అనర్థాలు!

మొదటిపేజీ తరువాయి




**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

డాక్టర్లు రోజూ గ్లాసెడు పాలు తాగమని చెప్పినా ప్రస్తుతం కొందరు భయపడుతున్నారు. ఏదైనా వేడుకలో వడ్డించే గడ్డ పెరుగును చూసి తినాలా? వద్దా? అని మరికొందరు సంశయిస్తున్నారు. పైసలెక్కువైనా సరే మంచి పాలతో చాయ్ పెట్టమని టీ కొట్టు వద్ద మరి కొందరు అడుగుతున్నారు. ఎందుకీ పరిస్థితి కారణం కల్తీ కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారుల పా'పాలు' అమాయకులు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న

**అనారోగ్యాల బారిన పడేస్తున్న కల్తీ పా"పాలు" - ప్రజారోగ్యంపై తీవ్ర అనర్థాలు!**

అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న కల్తీ పాలు - పాలు తాగమని డాక్టర్లు చెప్పినా భయపడుతున్న జనాలు - నేడు జాతీయ పాల దినోత్సవం సందర్భంగా మన దునియా ప్రత్యేక కథనం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కామారెడ్డి బోధన్ బాల్కొండ కరీంనగర్ నుండి కల్తీ పాలు జోరుగా వస్తున్నాయి. వ్యాపారులు ఇదే అదునుగా తీసుకొని కల్తీ పాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇకనైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. డాక్టర్లు రోజూ గ్లాసెడు పాలు తాగమని చెప్పినా ప్రస్తుతం కొందరు భయపడుతున్నారు. ఏదైనా వేడుకలో వడ్డించే గడ్డ పెరుగును చూసి తినాలా? వద్దా? అని మరికొందరు సంశయిస్తున్నారు. పైసలెక్కువైనా సరే మంచి పాలతో చాయ్ పెట్టమని టీ కొట్టు వద్ద మరి కొందరు అడుగుతున్నారు. ఎందుకీ పరిస్థితి కారణం కల్తీ కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారుల పా'పాలు' అమాయకులు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ద్రవ పదార్థాల అన్నింటిలోకెల్లా దివ్యౌషధంగా పరిగణించే పాల విషయంలో ఊహించని నిజాలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పాలను కల్తీ చేసేవారికి కఠిన శిక్షలు అమలు చేయాలని ఆదేశించినా, అప్పుడప్పుడూ కొందరు కృత్రిమంగా పాలను తయారు చేస్తూ పట్టుబడి శిక్షను నుభవిస్తున్నా, ఈ కల్తీలకు పూర్తిగా అడ్డుకట్ట పడటం లేదు.మనకు తెలియకుండానే రకరకాల కెమికల్స్? మన శరీరంలోకి వెళ్తూ లేనిపోని వ్యాధులకు కారణమవుతున్నాయి. అయినా ఈ పాల కల్తీ తీరుపై సరైన పర్యవేక్షణ ఉండటం లేదు.

**శుక్రవారం మన దునియా ప్రత్యేక కథనం మీకోసం.**

ఉత్పత్తి తక్కువ, విక్రయాలు ఎక్కువ : ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రమాణాల ప్రకారం ప్రతి మనిషికి రోజుకు 180 మిల్లీ లీటర్ల పాలు అవసరం. ఈ లెక్కన ఉమ్మడి కరీంనగర్?, నిజామాబాద్ జిల్లాలోని 33 లక్షల జనాభాకు దాదాపుగా 5 లక్షల లీటర్లకు పైగా అవసరం. వ్యాపారాలు, శుభకార్యాలకు లెక్కేసినా దాదాపు 6 లక్షల 50 వేల లీటర్ల పాల డిమాండ్ ఉంటుంది. కానీ జిల్లాలో ఉన్న సుమారు 8 లక్షల పాడి గేదెల ద్వారా 2 లక్షల 80 వేల నుంచి 3 లక్షల లీటర్ల పాలు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయి. ఇంకా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా, మిగతా పాలు ఎక్కడి నుంచి వస్తున్నాయన్న దానిపై తీవ్ర అనుమానాలున్నాయి.అక్రమం, ఇందుకోసమే! : ప్రతి ఇంట్లో పాల కోసం లీటరుకు రూ.70 నుంచి 100 వరకు వెచ్చించడానికి జనాలు వెనుకాడటం లేదు. ఈ అవసరమే ఆసరాగా కొందరు పాల కల్తీకి పాల్పడుతున్నారు. కొవ్వులేని పాలల్లో ల్యాక్టోజ్, ప్రొటీన్, మినరల్స్ అనే పదార్థాలుంటాయి. వీటిని పెంచడానికి కల్తీ చేస్తారు. చిక్కదనంతో పాటు రంగు, ఎక్కువ కాలం నిల్వ కోసం వివిధ రకాల కెమికల్స్?ని వాడుతున్నారు. రోజులో 10 లీటర్ల కల్తీ పాలు అమ్మినా, వెయ్యి రూపాయల వరకు ఆదాయం ఆర్జించవచ్చనే ఉద్దేశంతో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. తనిఖీల్లేవు : పాలను రైతులు నేరుగా ఇళ్లకు తిరుగుతూ విక్రయించడంతో పాటు ప్యాకేజ్డ్ పాల ప్యాకెట్లను వ్యాపారులు విక్రయిస్తుంటారు. వీరితో పాటు కొందరు మెయిన్? కూడళ్లలో కూర్చుని అమ్ముతుంటారు. కానీ వీటిపై తనిఖీలు లేకపోవడంతో ఏవి నాణ్యమైనవని తెలుసుకోవడం జనానికి ఇబ్బందికరంగా మారింది. ఆహార తనిఖీ అధికారులు, పశుసంవర్ధక శాఖ, బల్దియాల్లోని ప్రజారోగ్య శాఖ అధికారులు చేపట్టాల్సిన తనిఖీలు మచ్చుకైనా ఎక్కడా కనిపించడం లేదు. దీంతో పాలు విచ్చలవిడిగా కల్తీ అయి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది.

**కృత్రిమం.. కల్తీ!**

మాములుగా 2 లీటర్ల పాలల్లో యూరియా, వరి పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు.ఆక్సిటోసిన్ ఇంజక్షన్‌లపై నిషేధమున్నా వాటిని రహస్యంగా తెచ్చి గేదెలకు ఇచ్చి పాల దిగుబడి పెంచుతున్న వ్యాపారులు కూడా ఉన్నారు.డబ్బుల కోసం కొందరు వ్యాపారులు, విక్రయదారులు అర లీటరు పాలల్లో నీటిని కలిపి లీటరుగా మార్చి విక్రయిస్తున్నారు.గ్లూకోజ్, సోడియం హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పౌడులను కలిపేవారూ సైతం కలిపేవారు లేక పోలేదు.

**ఇలా ఉంటే అవి కల్తీ పాలే!**

నాణ్యమైన పాల పెరుగు ఎంత గడ్డలుగా ఉన్నా కొంత నీరు ఉంటుంది. అలాకాకుండా గట్టిగా తయారైతే అవి కల్తీపాలే. పాలు తాగిన తరువాత అజీర్తి, వాంతులు, విరోచనాలైతే అవి కచ్చితంగా కల్తీనే. రంగు, రుచి, వాసనలో తేడా వచ్చినా మరీ చిక్కగా కనిపించినా ఒక రోజు కంటే ఎక్కువ నిల్వ ఉన్నా వాటిలో కల్తీ ఉన్నట్టే.కల్తీ పాలు అసలు వాటితో పోలిస్తే వాసన ఎక్కువ వస్తుంది. దీంతో పాటు పెరుగు రుచి వేరేగా ఉంటుంది.పిల్లలకు అందాల్సిన విటమిన్ల సంగతెలా ఉన్నా కల్తీ పదార్థాలతో వ్యాధి నిరోధకశక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా వల్ల మూత్రాశయం, మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. అలాగే గంజి పౌడరు వల్ల అతిసారం, వాంతులవుతూ కడుపులో వికారంలాంటివి తలెత్తడం జరుగుతుంది. కలర్? కోసం వాడే రసాయనాల మూలంగా ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి -డా.శ్రీకాంత్ రామ్మోహన్, జనరల్ ఫిజీషియన్, కరీంనగర్‌గాడిద పాలు లీటరుకు 2,350 రూపాయలంటే నమ్మారు! లక్షలు పొగొట్టుకున్నారు అలర్ట్ : మీరు తాగే పాలలో సబ్బు నీళ్లు, యూరియా గుళికలు! - కల్తీని ఇలా ఈజీగా కనిపెట్టండి

మొదటిపేజీ తరువాయి

# నగరాభివృద్ధికి ప్రైవేటు పెట్టుబడులు

తాగునీటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా ఈ కార్యక్రమంలో ప్రాధాన్యం లభించింది. పట్టణాల్లో జనాభా పెరుగుతున్న కొద్దీ సురక్షితమైన తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, నీటి వనరుల పరిరక్షణ వంటి అంశాలు కీలకంగా మారుతున్నాయి. ఈ రంగాల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించడంతోపాటు దీర్ఘకాలిక పెట్టుబడులను ఆకర్షించడం అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రాజెక్టుల అమలు వేగవంతం కావడంతోపాటు సేవల నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంటుంది. పట్టణ నీటి వసతుల అభివృద్ధికి పెట్టుబడులను సమీకరించే మార్గాలపై చర్చించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశాల్లో ఒకటిగా నిలిచింది.నగరాలను పెట్టుబడులకు అనుకూలంగా తీర్చిదిద్దడం అంటే కేవలం భౌతిక మౌలిక సదుపాయాలను కల్పించడం మాత్రమే కాదని, సమర్థవంతమైన పాలన, స్థిరమైన ఆదాయ వనరులు, పారదర్శకమైన పెట్టుబడి విధానాలు కూడా అవసరమని ఈ చర్చల ద్వారా స్పష్టమవుతోంది. పట్టణ స్థానిక సంస్థలు తమ ఆర్థిక సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం, ప్రాజెక్టులకు తగిన ప్రణాళికలు రూపొందించడం, పెట్టుబడుల వినియోగాన్ని పర్యవేక్షించడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థంగా నిర్వహించవచ్చు. ఈ విధానాలు అమలైతే నగరాల్లో నివసించే ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడంతోపాటు ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఊతం లభిస్తుంది.ప్రపంచ బ్యాంకు--అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక సమావేశాల సందర్భంగా పట్టణాభివృద్ధి, ప్రైవేటు పెట్టుబడుల సమీకరణపై జరిగిన చర్చలు అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నగరాల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకోవడం, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాన్ని విస్తరించడం, తాగునీరు వంటి కీలక సేవలను మెరుగుపరచడం వంటి అంశాలపై వివిధ దేశాలు తమ అనుభవాలను పంచుకునే అవకాశం ఈ సమావేశాల ద్వారా లభిస్తుంది. భారతదేశ పట్టణాభివృద్ధి కార్యక్రమాలను అంతర్జాతీయ వేదికపై వివరించిన నిర్మలా సీతారామన్ ప్రసంగం ఈ రంగంలో పెట్టుబడుల అవకాశాలపై దృష్టి సారించింది. అయితే, ఈ కార్యక్రమంలో ప్రకటించిన నిర్దిష్ట కొత్త విధానాలు లేదా పెట్టుబడి ఒప్పందాల వివరాలు అందుబాటులో ఉన్న సమాచారంలో పేర్కొనబడలేదు.



బతుకమ్మ వేడుకలకు ముస్తాబవుతున్న బాబాపూర్ గ్రామం

బాబాపూర్‌లో చెరువు వద్ద లైటింగ్, మొరం ఏర్పాటు.. సర్పంచ్ ఎంఏ.సమీర్‌పై గ్రామస్తుల ప్రశంసలు

భీంగల్, అక్టోబర్ 16 :

కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలందరికీ పండుగ వేడుకల్లో సౌకర్యాలు కల్పించే దిశగా బాబాపూర్ గ్రామ సర్పంచ్ ఎంఏ.సమీర్ చేపట్టిన ఏర్పాట్లపై గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.భీంగల్ మండలం బాబాపూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలను పురస్కరించుకుని చెరువు వద్ద ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాక్టర్‌తో మొరం పోయించి పరిసరాలను సిద్ధం చేశారు.బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో వేడుకలు జరుపుకునేందుకు వీలుగా ఈ ఏర్పాట్లు చేపట్టారు. పండుగ వేళ గ్రామ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, అందరూ కలిసి వేడుకల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కులమతాలకతీతంగా గ్రామ అభివృద్ధి, ప్రజల సౌకర్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమని పేర్కొంటున్నారు.ఈ ఏర్పాట్లలో ఉప సర్పంచ్ గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి సంతోష్, కారోబార్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శనివారం
అక్టోబర్ 17, 2026

# అర్హుడనైనా రూ.50 వేలు ఇవ్వలేదని 'ఇందిరమ్మ ఇల్లు' రద్దు!

**లంచం అడిగారంటూ బాధితుడి ఆరోపణలు**
**మొదటి జాబితాలో పేరు.. మూడో జాబితాలోకి మార్పు!**
**30కి పైగా దరఖాస్తులు.. ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం!**
**బీసీ కమిషన్‌ను ఆశ్రయించినా దక్కని న్యాయం?**
**'ప్రజాస్వామ్యేతర పోరాటానికి అనుమతివ్వండి'.. అధికారులకు బాధితుడి విజ్ఞప్తి!**

**మన దునియా,నిజామాబాద్ జిల్లా:ధర్పల్లి:అక్టోబర్ 16**

ధర్పల్లి: నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తనకు అన్యాయం జరిగిందంటూ ధర్పల్లి గ్రామానికి చెందిన పరివారి సాయికుమార్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హత ఉన్నప్పటికీ, రూ.50 వేల లంచం ఇవ్వలేదన్న కారణంతో తనకు ఇల్లు మంజూరు కాలేదని ఆయన ఆరోపిస్తున్నారు. ఏడాదిగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగడం లేదని వాపోతున్నారు.








### మొదటి జాబితాలో పేరు.. ఆ తర్వాత ఏమైంది?

బాధితుడు సాయికుమార్ కథనం ప్రకారం.. ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం విడుదల చేసిన మొదటి జాబితాలో ఆయన పేరు ఎంపికైంది. అయితే, స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఒకరు రూ.50 వేలు ఇస్తేనే ఇంటి ఆర్డర్ కాపీ అందిస్తానని చెప్పినట్లు సాయికుమార్ ఆరోపిస్తున్నారు. పేదలకు అందాల్సిన ప్రభుత్వ పథకం కోసం లంచం ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించినందుకు, మధ్యవర్తుల ద్వారా ఒత్తిడి తెచ్చి తన పేరును మొదటి జాబితా నుంచి మూడో జాబితాలోకి మార్చారని పేర్కొంటున్నారు.

### 30కి పైగా దరఖాస్తులు.. స్పందన కరువు!

తనకు జరిగిన అన్యాయంపై న్యాయం కోరుతూ గ్రామపంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ తిరిగానని, దాదాపు 30కి పైగా దరఖాస్తులు సమర్పించినట్లు బాధితుడు చెబుతున్నారు. 2025 అక్టోబర్ 27న, 2026 ఏప్రిల్ 20న కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### బీసీ కమిషన్‌ను ఆశ్రయించినా..

స్థానికంగా న్యాయం జరగకపోవడంతో జాతీయ బీసీ కమిషన్‌కు ఫిర్యాదు చేశానని, అక్కడి నుంచి ప్రత్యుత్తరం కూడా వచ్చిందని సాయికుమార్ తెలిపారు. తనకు న్యాయం చేయాలని కోరినందుకు స్థానిక కాంగ్రెస్ నాయకులు పోలీసుల ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారని, సంబంధిత శాఖ అధికారులు కూడా తన ఫిర్యాదుపై తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు, నాయకుల వివరణ తెలియాల్సి ఉంది.

### 'ప్రజాస్వామ్యేతర పోరాటానికి అనుమతివ్వండి'

ప్రజాస్వామ్య పద్ధతిలో అన్ని మార్గాల్లో న్యాయం కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యానని సాయికుమార్ పేర్కొంటున్నారు. తన దరఖాస్తులను పట్టించుకోకపోవడం, న్యాయం కోసం వెళ్లిన ప్రతిచోటా నిర్లక్ష్యం ఎదురవడంతో అధికారుల ఎదుట తన ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యేతర పద్ధతిలో పోరాటం చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు.

### ఉన్నతాధికారులు స్పందించాలి

పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరాలంటే సంబంధిత అధికారులు ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

మొదటి జాబితాలో ఎంపికైన పేరు ఎందుకు మారింది? లంచం డిమాండ్ చేశారన్న ఆరోపణల్లో వాస్తవమెంత? ఫిర్యాదులపై అధికారులు తీసుకున్న చర్యలేమిటి? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, అర్హతను పరిశీలించి బాధితుడికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# పంటల కొనుగోలు ప్రక్రియకు లారీల యజమానులు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మన దునియా,అక్టోబర్ 16, మంచిర్యాల జిల్లా**



జిల్లాలో పత్తి, వరి తదితర పంటల కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు లారీల యజమానులు, జిల్లా లారీ అసోసియేషన్ ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పంటల కొనుగోలు కేంద్రాల నుంచి పంటలను తరలించే రవాణా ప్రక్రియలో, కొనుగోలు కేంద్రాల వద్ద లారీలను అందుబాటులో ఉంచడం, అవసరమైన సమయంలో రవాణా సదుపాయాలు కల్పించడం వంటి అంశాలలో లారీల యజమానులు సహకరించాలని, పంటల కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పంటల కొనుగోలు, రవాణా ప్రక్రియలు నిరంతరాయంగా కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియకు ఆటంకాలు కలిగించినట్లయితే సంబంధిత వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. పంటల కొనుగోలుకు అవసరమైన రవాణా సదుపాయాలను సమకూర్చే క్రమంలో, అవసరాన్ని బట్టి ఇతర ప్రాంతాల నుంచి లారీలను జిల్లాలోకి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా లారీ అసోసియేషన్ ప్రతినిధులు, లారీల యజమానులు జిల్లా యంత్రాంగానికి సహకరిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు.

# ముదిరాజ్ నూతన కమిటీ ఎన్నిక

**మన దునియా, అక్టోబర్ 16,మంచిర్యాల జిల్లా**

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కులపెద్దల ఆదేశానుసారము మంచిర్యాల జిల్లా అభ్యర్థులు గరిగంటి కొమురయ్య , యువత అధ్యక్షులు గరిగె సుమన్ ముదిరాజ్ మంచిర్యాల జిల్లాలో ఊర్లు అన్ని పట్టణముల గ్రామాల లో తిరుగుతు ముదిరాజ్ కుల సంఘం పాత కమిటీలను రద్దు చేస్తు నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుచున్నది, అందులో బాగంగ మందమర్రి లో ఉన్న ముదిరాజ్ కులస్తుల అ అభిప్రాయ సేకరణలో బాగంగశ్రీ నెల్లి రాజలింగు ముదిరాజ్ ని మందమర్రి పట్టణ అదక్షునిగా నియమిస్తు కట్ల శ్రీనివాస్ ముదిరాజ్ ని ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగినది. వీరికి జిల్లా అభ్యర్థులు నుండి నియామక పత్రం అందజేసినారు. ఇకనుండి వీరిద్వారా మందమర్రి పట్టణంలో ముదిరాజ్ కుల సంఘం పూర్తిస్థాయి కమిటిని ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారిచేస్తు మందమర్రి ముదిరాజ్ కుల సంఘం కొరకు కుల సభ్యులందరి అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయాలని తెలియజేయడమైనది.



# ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలి

**ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు జీవితాలను అరగదీస్తూ ప్రజలకు సేవలు..**
**రూరల్ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్:**
**ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలి**
**ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు జీవితాలను అరగదీస్తూ ప్రజలకు సేవలు**
**బిఆర్ఎస్ మీకు అండగా ఉంటుంది.రూరల్ ఇంచార్జీ బాజిరెడ్డి జగన్.**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

మండల, గ్రామస్థాయిలో సేవలందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించి, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిఆర్ఎస్ రూరల్ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్ అన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ధర్నా చౌక్ లో నిరసన తెలుపుతున్న ఉద్యోగులకు శుక్రవారం నిజామాబాద్ రూరల్ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్ మద్దతు తెలిపారు. వారికి సంఘీభావం తెలిపి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ హెచ్ ఎంల ఉద్యోగుల రెగ్యులరైజేషన్ సాధ్యం అయినపుడు మన తెలంగాణ లో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి ఉద్యోగికి క్యాడర్ ఫిక్సేషన్ అమలుచేసి 100% గ్రాస్ సాలరీ చెల్లించాలన్నారు. ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దుచేసి ఉద్యోగులందరినీ స్టేట్ హెల్త్ సొసైటీ లోని కొనసాగించి, నేరుగా వేతనాలు చెల్లించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2022 నుంచి ఇంక్రిమెంటు లాయాల్టీ బోనస్ ఇవ్వాల్సి ఉందని, వెంటనే ప్రభుత్వం ఇవ్వాలన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ శాఖలలో మాదిరిగా 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఈ హెచ్ ఎస్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. అతి తక్కువ జీతంతో పని చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న ఎన్ ఎచ్ ఎం ఉద్యోగుల సేవలు గొప్పవన్నారు. ఈ రోజుల్లో ఖర్చులు పెరిగాయని, ఖర్చులకు తగ్గట్టు జీతాలు పెరగకపోవడంతో ఉద్యోగులకు నెల గడవడం కష్టంగా మారుతుందన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నపుడు బాజిరెడ్డి గోవర్ధన్ ద్వారా మీకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, ఆ సమయంలో దురదృష్టవశాత్తు ఆయన మరణించడంతో మీ సమస్యలు పరిష్కారం కాకుండా నిలిచిపోయాయన్నారు.మీ సమస్యలను బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, కేటీఆర్ ల దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. మీ పోరాటానికి మా మద్దతు ఉంటుందని గుర్తు చేశారు. మీకు సంఘీభావం తెలుపుతూ, మీకోసం కొట్లాడుతూ ఎల్లవేళలా మీకు అండగా ఉంటామన్నారు. నాయకుల అభివృద్ధి పరంగా సేవ అందిస్తుంటే, మీ లాంటి క్రింది స్తాయి ఉద్యోగులు ప్రజలకు దగ్గరగా ఉండి ఎక్కువగా సేవ అందిస్తున్నారన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగుల సంక్షేమం కోసం ఎంతో పని చేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత తెలంగాణ అభివృద్ధి




కోసం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని మీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కెసిఆర్ వల్లనే సంపద సృష్టించబడ్డదని, అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాయన్నారు. మహిళలకు పెన్షన్లు, విద్యార్థులకు నాణ్యమైన చదువు, బీడీ పెన్షన్లు, ఉద్యోగులకు సమయానికి జీతాలు, అన్ని రంగాలను అభివృద్ధి చేశారన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లు పాలించిన కెసిఆర్ తెలంగాణకు ఎంతో చేశారన్నారు. రాబోవు రోజుల్లో మరెన్నో సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగులకు భద్రత కల్పించనున్నారన్నారు. ఎన్.హెచ్.ఎం ఉద్యోగులు తక్కువ జీతంతో ఎక్కువ సేవ అందిస్తున్నారని, రూ.8500 తో కుటుంబాన్ని నెట్టుకు రావడం చాలా కష్టమైన పని అని, మీ ప్రధాన డిమాండ్లను నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు మీ జీవితాలను అరగదీస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఎన్ హెచ్ఎం ఉద్యోగులు సందీప్, షాదుల్లా, అక్షయ్, ఇమ్రాన్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అరవింద్, వంశీకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, తరుణ్, వంశీ, పృథ్వి, విశాల రాణి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రంపాడు యాదవ సంఘం భూమిని కాపాడాలని ఆర్డిఓ కి వినతి

**మన దునియా హనుమకొండ**

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపాడు యాదవ సంఘం భూమిని కాపాడాలని ఆర్డిఓ కి వినతి అగ్రంపాడు గ్రామ గొర్రెల మేకల సహకార సంఘం సభ్యులకు 2005 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నాలుగు ఎకరాల భూమిని ఈ సొసైటీ కి కేటాయించింది అప్పటినుంచి ఆ యొక్క భూమిలో గొర్రెల మేకలు మేపుతూ వారు ఆ గ్రామ గొర్రెల మేకల సహకార సంఘం సభ్యులు జీవనం సాగిస్తున్నారు ఆ యొక్క భూమిని కబ్జాయాలని ఆ పక్కనున్న కొంతమంది ప్రయత్నం చేసి చేస్తూ ఆ భూమి యొక్క హద్దులు చెరిపేసి ఆ భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారు యాదవ సంఘం నాయకులు ఆ భూమిని కాపాడాలని పరకాల ఆర్డిఓ డిఎస్ వెంకన్నకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా యాదవ సంఘం అగ్రంపాడు నాయకులు శీలం సాంబయ్య యాదవ్ తుత్తూరు చిరంజీవి యాదవులు మాట్లాడుతూ... అగ్రంపాడు యాదవుల భూమి కబ్జా చేయాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని హద్దులు సరిచేయాలని ఆర్డీవో బిఎస్ వెంకన్నను వేడుకున్నారు ఈ సమావేశంలో గుమ్మడి మల్లయ్య యాదవ్ శ్రీశైలం యాదవ్ సాంబరాజు యాదవులు పాల్గొన్నారు..



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శనివారం
అక్టోబర్ 17, 2026

# పిఆర్ టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గా పీర్సింగ్ నాయక్

## - పిఆర్ టియు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మండల అధ్యక్షులు

**నిజామాబాద్ జిల్లా మన దునియా: ఇందల్వాయి అక్టోబర్ 16:**



పిఆర్ టియు ఆరవ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేయగా పిఆర్టియు నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, పి ఆర్ టి యు అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులుగా ఇందల్వాయి మండలానికి చెందిన గూగులోత్ పీర్సింగ్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని మరొకసారి రాష్ట్రస్థాయి పదవిని కట్టబెట్టినందుకు రాష్ట్ర పిఆర్టియు నాయకత్వానికి తన ఎంపికకు కృషిచేసిన మండల పిఆర్టియు అధ్యక్షులు అంబెల్లి శంకర్ , ప్రధాన కార్యదర్శి కిషన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పీర్సింగ్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు మరొకసారి అవకాశం కల్పించిన పి ఆర్ టి యు నాయకత్వానికి ఎంతో రుణపడి ఉంటారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు, డిచ్పల్లి మండలం రాజారాం నగర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పీర్సింగ్ నాయక్ సేవలు రాష్ట్ర యూనియన్ కు ఎంత ఉపయోగపడతాయని మండల అధ్యక్షులు అభినందించారు,ఈ సందర్భంగా ఇందల్వాయి మండలానికి రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం కల్పించేలా సహకరించిన జిల్లా అధ్యక్షులు శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్,పిఆర్ టియు ఇందల్వాయి మండల శాఖ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మండల అధ్యక్షులు , మండల ప్రధాన కార్యదర్శి లు తెలిపారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి,సంఘ బలోపేతానికి రాష్ట్ర స్థాయిలో నూతనంగా నామినేట్ అయిన నాయకులు మరింత కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

# వదలను... బొమ్మాళి..!?

## ఆదరని... బెదరని..మిథునుడు.. గాయపడినా తగ్గేదేలే..వైఎస్సార్‌సీపీ శ్రేణులం... పోలీసులకు హడల్... అనంతరం గాలిలోకి కాల్పులు!

**మన దునియా,అన్నమయ్య జిల్లా,పుంగనూరు:**

**అక్టోబర్ 16**





రాష్ట్రంలో స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం అధికార పార్టీ అరాచకాలతో రక్తసిక్తమవుతోంది. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ప్రతిపక్ష నేతలపై ప్రత్యక్ష దాడికి తెగబడుతున్నారు. తాజాగా అన్నమయ్య జిల్లా పుంగనూరులో వైఎస్సార్‌సీపీ శ్రేణులపై, రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ గూండాలు అత్యంత పాశవికంగా దాడికి పాల్పడ్డారు. నామినేషన్ల ప్రక్రియను అడ్డుకోవాలనే కుట్రతో రెచ్చిపోయిన టీడీపీ మూకలు.. ఏకంగా ఎంపీ కాన్వాయ్‌పైనే రాళ్ల వర్షం కురిపించాయి.

**పోలీసులకు హడల్..!**

?వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా నామినేషన్ దాఖలు చేసేందుకు వస్తున్న ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకునేందుకుు వందలాదిగా తరలివచ్చిన టీడీపీ కార్యకర్తలు ఒక్కసారిగా దాడికి దిగారు. ఈ హఠాత్పరిణామంతో ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చెలరేగింది. రాళ్ల దాడిలో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పరిస్థితి చేయి దాటుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారన్న విమర్శలు వ్యక్తమయ్యాయి.

**గంటపాటు ప్రత్యేక గదిలో నిర్బంధం!**

గాల్లోకి కాల్పులు?దాడుల ఉధృతి విపరీతంగా పెరగడంతో పోలీసులు అప్రమత్తమై, ఎంపీ మిథున్ రెడ్డిని నామినేషన్ కేంద్రంలోని ఒక ప్రత్యేక గదిలోకి సురక్షితంగా తరలించారు. అయినప్పటికీ శాంతించని టీడీపీ గూండాలు ఆ గదిని ముట్టడించేందుకు, లోపలికి దూసుకెళ్లేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. దీంతో నామినేషన్ కేంద్రం యుద్ధ వాతావరణాన్ని తలపించింది. గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరపాల్సి వచ్చిందంటే అక్కడ పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సుమారు గంటపాటు ఎంపీని ఆ గదిలోనే ఉంచాల్సి వచ్చింది.

**గాయపడ్డాం.. తగ్గేదేలే..!?**

?ఈ దారుణ ఘటనపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు, సోషల్ మీడియా కార్యకర్తలు తీవ్ర స్థాయిలో భగ్గుమంటున్నాయి. ప్రభుత్వ కనుసన్నల్లోనే ఎంపీపై హత్యాప్రయత్నం జరిగిందని మండిపడుతున్నారు.

**గాయపడితే తగ్గేదేలే!**

వైఎస్సార్‌సీపీ శ్రేణులం వదలను బొమ్మాళి!" అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులు పచ్చ నేతల అరాచకాలకు వ్యతిరేకంగా మిథున్ రెడ్డి వర్గం గట్టి పట్టుదలతో ఉందనే సంకేతాలు ఇస్తున్నాయి.
?ఈ ఘటనపై పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రతిపక్ష నేతలపై భౌతిక దాడికి దిగడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పుంగనూరులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించారు.

# నీట్‌లో ప్రతిభ.. వైద్య విద్యకు సీటు సాధించిన సాత్విక్‌కు అభినందనలు

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 16:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన శ్రీపెల్లి జగన్ కుమారుడు సాత్విక్ ఇటీవల వెలువడిన జాతీయ వైద్య ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచి వైద్య విద్యలో ప్రవేశం పొందిన సందర్భంగా పలువురు నాయకులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీ మండల ఇన్‌చార్జి కొండుకూరి ప్రభుదాస్ మాదిగ, మండల అధ్యక్షుడు గోనె ప్రభాకర్ మాదిగ సాత్విక్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదలతో, కష్టపడి చదివి జాతీయ వైద్య ప్రవేశ పరీక్షలో మంచి ఫలితాన్ని సాధించి వైద్య విద్యకు సీటు పొందడం ఎంతో అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి వైద్య విద్యలో సీటు సాధించడం గ్రామానికి, తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు గర్వకారణమని పేర్కొన్నారు. సాత్విక్ భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి పేదలకు, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకున్నారు. విద్యార్థులు సాత్విక్‌ను ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల అధికార ప్రతినిధి కొండుకూరి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి దమల్ల ప్రవీణ్, మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షుడు కొండుకూరి విజయ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద రాజేష్, నాయకుడు శ్రీపెల్లి అంజన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు

## పండుగల వేళ పోలీసుల విస్తృత తనిఖీలు..

## ఎస్సై ఉదయ్ కిరణ్ హెచ్చరిక

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 16:**




జన్నారం: మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ హెచ్చరించారు. దసరా, బతుకమ్మ పండుగల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రహదారి భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీసుల పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసినట్లు తెలిపారు. పండుగల వేళ ప్రజల రాకపోకలు పెరిగే అవకాశం ఉన్నందున వాహనాల తనిఖీలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మద్యం సేవించిన వారు వాహనాలు నడపకుండా ప్రత్యామ్నాయ రవాణా సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పండుగలు ప్రశాంతంగా ముగిసే వరకు పోలీసుల తనిఖీలు, పెట్రోలింగ్ కొనసాగుతాయని తెలిపారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై ఉదయ్ కిరణ్ విజ్ఞప్తి చేశారు.

# ఉత్తమ అగ్నిమాపక సిబ్బందికి పురస్కారాలు

## రాష్ట్ర ప్రభుత్వం అగ్నిమాపక శాఖలో ఉత్తమ సేవలందించిన వారిని గుర్తిస్తూ ఉత్తమ సేవా పతకాలు ప్రకటించింది

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం అగ్నిమాపక శాఖలో ఉత్తమ సేవలందించిన వారిని గుర్తిస్తూ ఉత్తమ సేవా పతకాలు ప్రకటించింది. జిల్లా (నిజామాబాద్ ) నుంచి 9మంది అధికారులు, సిబ్బంది ఈ సేవా పతకాలకు ఎంపికయ్యారు.

**నిజామాబాద్ ఫైర్ సర్వీస్ అవార్డ్స్ వీరికే పతకాలు**

తొమ్మిది మంది అధికారుల్లో ఏడుగురు అధికారులు ఇప్పటికే రిటైర్? అయ్యారు. ఇద్దరు ఉద్యోగులు ప్రస్తుతం లీడింగ్? ఫైర్? ఫైటర్లుగా విధుల్లో ఉన్నారు. లీడింగ్? ఫైర్? ఫైటర్లు అనంతరావు, ఎం. ప్రకాశ్ సేవా పతకాలు సాధించారు. రిటైర్డ్? ఉద్యోగులు ఎల్? గంగాధర్? (బోధన్?), చంద్రగౌడ్?, విఠల్?, గంగారాం, మహ్మద్? ఉస్మాన్?, సంజీవయ్య, గంగాదాస్? పతకాలు? పొందిన వారిలో ఉన్నారు.



# బార్ ఏర్పాటు కోసం కలెక్టరేట్?లో లక్కీడ్రా

## బోధన్ పట్టణంలో నూతనంగా మంజూరైన బార్? కోసం శుక్రవారం లక్కీడ్రా నిర్వహించారు.






**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

బోధన్ పట్టణంలో నూతనంగా మంజూరైన బార్? కోసం శుక్రవారం లక్కీడ్రా నిర్వహించారు. కలెక్టరేట్?లో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఒక బార్?కు 19 దరఖాస్తులు..బార్ లైసెన్సు కోసం మొత్తం 19 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఈ సందర్భంగా దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీసి బార్ కేటాయింపు కోసం లైసెన్స్ ఖరారు చేశారు. లక్కీడ్రా కోసం వినియోగించిన టోకెన్లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుంచి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్, సూపరింటెండెంట్ నందగోపాల్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ గాయత్రి, బోధన్ ఎక్సైజ్ సీఐ భాస్కర్ తదితర అధికారులు లక్కీ డ్రా నిర్వహణ ప్రక్రియలో పాల్గొన్నారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
శనివారం
అక్టోబర్ 17, 2026

# బతుకమ్మ.. శరన్నవరాత్రుల వేడుకల్లో వింత పోకడలు!

### దాండియా పేరుతో అర్ధరాత్రి వరకు చిందులు..
### మద్యం మత్తులో యువతీ యువకుల హంగామా?
### నగరంలో వేడుకల నిర్వహణపై చర్చ

**మన దునియా,హనుమకొండ: అక్టోబర్ 16**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ, శరన్నవరాత్రి వేడుకల్లో వింత పోకడలు చోటుచేసుకుంటున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంప్రదాయబద్ధంగా జరుపుకోవాల్సిన పండుగలను కొందరు నిర్వాహకులు దాండియా, డ్యాన్స్ కార్యక్రమాల పేరుతో అర్ధరాత్రి వరకు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.ఆటపాటల పేరుతో హద్దులు దాటుతున్నారా? ఆడ, మగ తేడా లేకుండా విచ్చలవిడిగా డ్యాన్సులు చేయడం, కొన్ని కార్యక్రమాల్లో మద్యం సేవించి చిందులు వేస్తున్నారనే ఆరోపణలు పండుగల నిర్వహణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాల్సిన వేడుకల్లో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం ఎంతవరకు సమంజసమనే చర్చ సాగుతోంది.

**సామాన్యులకు ఒక నిబంధన..**

రాజకీయ పలుకుబడి నిర్వాహకులకు మరో నిబంధనా?చిన్నచిన్న కార్యక్రమాల నిర్వహణకు సైతం అనుమతులు తప్పనిసరని నిబంధనలు చెబుతున్న పోలీసులు, అర్ధరాత్రి వరకు జరిగే భారీ వేడుకల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల అండదండలు ఉన్నాయనే ఆరోపణల నేపథ్యంలో, ఆయా కార్యక్రమాలకు అనుమతులు ఎలా మంజూరయ్యాయి? నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.




**అనుమతుల విషయంలో పారదర్శకత ఎక్కడ?**

ప్రతి చిన్న కార్యక్రమానికీ నిబంధనలు గుర్తుచేసే అధికారులు, పెద్ద ఎత్తున జరిగే వేడుకల విషయంలోనూ అదే ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉంది. అనుమతులు, సమయ పరిమితులు, శబ్ద కాలుష్య నియంత్రణ, మద్యం వినియోగంపై సంబంధిత శాఖలు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.సంస్కృతి పేరుతో జరిగే వేడుకలకు నిబంధనలు వర్తించవా? అన్న ప్రశ్నకు పోలీసు, సంబంధిత శాఖల అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

# పోలీస్ యూనిఫాంలో డ్యాన్స్ చేస్తే.. చర్యలు తప్పవు!

### పోలీసు సిబ్బందికి డీజీపీ సీవీ ఆనంద్ హెచ్చరిక
### యూనిఫాంలో డ్యాన్స్‌లు, ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొనడంపై అభ్యంతరం
### పోలీసు శాఖ క్రమశిక్షణకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
### యూనిఫామ్ గౌరవాన్ని కాపాడాలని స్పష్టం

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 16**




తెలంగాణ పోలీసు శాఖలో క్రమశిక్షణ, యూనిఫామ్ గౌరవంపై డీజీపీ సీవీ ఆనంద్ కీలక హెచ్చరిక జారీ చేసినట్లు సమాచారం. పోలీసు యూనిఫాంలో డ్యాన్స్ చేయడం, ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి చర్యలు శాఖా నిబంధనలకు విరుద్ధమని ఆయన స్పష్టం చేసినట్లు పేర్కొంటున్నారు.

**వైరల్ వీడియోలతో చర్చ..**

ఇటీవల పోలీసు సిబ్బంది యూనిఫాంలో డ్యాన్స్ చేస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పోలీసు శాఖ క్రమశిక్షణపై చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో యూనిఫామ్ ధరించిన సిబ్బంది తమ ప్రవర్తన విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు సూచించినట్లు తెలుస్తోంది.

**యూనిఫామ్ అంటే బాధ్యతకు ప్రతీక!**

పోలీసు యూనిఫామ్ కేవలం దుస్తులు మాత్రమే కాదని, అది బాధ్యత, అధికారం, క్రమశిక్షణకు ప్రతీక అని డీజీపీ పేర్కొన్నట్లు సమాచారం. యూనిఫామ్ గౌరవానికి భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని పోలీసు సిబ్బందికి సూచించినట్లు తెలుస్తోంది.

**ఉల్లంఘిస్తే క్రమశిక్షణా చర్యలు!**

శాఖా నిబంధనలను ఉల్లంఘించే సిబ్బందిపై నిబంధనల ప్రకారం కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు సమాచారం. పోలీసు వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# జ్ఞానప్రదాయినిగా దుర్గాభవాని!

### తెల్లని చీరలో అమ్మవారి దివ్యదర్శనం.. 72 రకాల ప్రసాదాలతో నైవేద్యం!
### ఉత్సవాల్లో 36 మంది మాలధారులు.. తొమ్మిది మంది మహిళలు!





**కామారెడ్డి జిల్లా మన దునియా:**

ఎల్లారెడ్డి:లి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తిభావం వెల్లివిరిసింది. ఎల్లారెడ్డి పట్టణంలోని నాలుగో వార్డు దేవునిపల్లిలో త్రినేత్రి దుర్గాభవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన దుర్గామాత ఆరో రోజు శుక్రవారం శ్రీ సరస్వతీ దేవిగా భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. తెల్లని చీరలో అమ్మవారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పురోహితుడు రమేష్ శర్మ వేదమంత్రాలతో పూజలు నిర్వహించగా, మహిళా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని కుంకుమార్చన చేశారు. అమ్మవారికి 72 రకాల ప్రసాదాలతో నైవేద్యం సమర్పించారు. ఉత్సవాల్లో భాగంగా ఇప్పటివరకు మొత్తం 36 మంది భక్తులు మాలధారణ చేయగా, వారిలో తొమ్మిది మంది మహిళ భక్తులున్నారు. సుమారు 200 మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.

# చల్‌గల్‌లో యువకుడిపై కత్తితో దాడి.. హత్యాయత్నం?

**జగిత్యాల రూరల్ మండలం, చల్‌గల్:**

జగిత్యాల రూరల్ మండలంలోని చల్‌గల్ గ్రామంలో యువకుడిపై కత్తితో దాడి జరిగినట్లు సమాచారం. చర్లపల్లి బైపాస్ రోడ్డులోని ఆగ్రోస్ సేవా కేంద్రం పక్కన ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.గ్రామానికి చెందిన సమీర్ అనే యువకుడు ఎన్నం శ్రావణ్ కుమార్‌పై కత్తితో దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో శ్రావణ్ కుమార్ తీవ్రంగా గాయపడటంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది.దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సమీర్ పరారీలో ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై జగిత్యాల రూరల్ ఎస్ఐ ఉమాసాగర్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, పోలీసుల అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# రైతులకు మెరుగైన సేవలు

### రైతు సంక్షేమం, సహకార రంగ అభివృద్ధే ధ్యేయంగా
### నూతన చైర్మన్ల బాధ్యతల స్వీకరణ కార్యక్రమనీ

**కామారెడ్డి జిల్లా మన దునియా నిజం సాగర్ :**



నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట, మల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నూతన చైర్మన్ల ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం రోజు గోర్గల్ సొసైటీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట ప్రాథమిక వ్యవసాయ చైర్మన్‌గా పట్లోళ్ల జనార్దన్ రెడ్డి, మల్లూరు ప్రాథమిక వ్యవసాయ శాఖసహకార సంఘాల చైర్మన్‌గా భుజంగారి వినోద వెంకట్రామిరెడ్డి గబాధ్యతలు స్వీకరించారు.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ,కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డి సి సి) అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన చైర్మన్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేయాలి అనిసహకార రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ, రైతులకు అవసరమైన సేవలను సమర్థవంతంగా అందించడంలో ప్రాథమిక వ్యవసాయ కీలక పాత్ర పోషించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. రైతుల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని నూతన చైర్మన్లకు తెలిపారు.నూతన నాయకత్వంలో



అచ్చంపేట, మల్లూరు సహకార సంఘాలు మరింత అభివృద్ధి సాధించి, రైతులకు మెరుగైన సేవలు అందిస్తాయని ఆశాభావం వ్యక్తమైతాయని కొనియాడారు..ఈ కార్యక్రమానికి జుక్కల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన చైర్మన్లకు అభినందనలు తెలిపారు. అచ్చంపేట, మల్లూరు నూతన చైర్మన్లకు శుభాకాంక్షలు తెలుపుతూ రైతు సంక్షేమం మన లక్ష్యం -- సహకార రంగ అభివృద్ధి మన ధ్యేయం అని -- ప్రజా సేవ మన బాధ్యత పలువురు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి: లింగంపల్లి గ్రామ ప్రజల వినతి

**కామారెడ్డి జిల్లా మన దునియా :**

సదాశివనగర్: కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహించి నిజమైన అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ గ్రామ ప్రజలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ) కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.అర్హులైన పేద, ఇల్లు లేని కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, దరఖాస్తుదారుల అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, రాజకీయ లేదా వ్యక్తిగత ప్రభావాలకు తావు లేకుండా ఎంపిక చేపట్టాలని కోరారు. అర్హులైన వారికి అన్యాయం జరగకుండా లబ్ధిదారుల జాబితాను పునఃపరిశీలించి, ఫిర్యాదులపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పసుపు రాజు,వడ్ల శ్రీనివాస్, అమృత రాజేందర్, చిన్నబీర రవికుమార్, వంగరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
Our News Our World
మన అక్షరం - మన ప్రపంచం
శనివారం
అక్టోబర్ 17, 2026

# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 16 మన దునియా**

: నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖని పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. గోదావరిఖనిలోని 2ఏ మైన్, ఓసీపీ-5, 5 ఇంక్లైన్, ఇందిరానగర్, ఎన్టీపీసీ, కాకతీయనగర్, గౌతమ్‌నగర్ తదితర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాల నిర్వాహకులను, భక్తులను అభినందించారు. పలు ఉత్సవ కమిటీల సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.



# ఎన్టిపిసి ఏరియాలో మెడికల్ షాపులపై నార్కోటిక్ ,డ్రగ్స్ నిరోధక శాఖ, సీఐఎస్ఎఫ్ విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు

## - ప్రిస్క్రిప్షన్ లేకుండా నియంత్రిత మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 16 మన దునియా**

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ బి.శ్రీనివాస్ రావు నేతృత్వంలో ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని మెడికల్ షాపులపై నార్కోటిక్,డ్రగ్స్ నిరోధక శాఖ మరియు సీఐఎస్ఎఫ్ విజిలెన్స్ బృందాలు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి.ఈ తనిఖీల్లో ట్రామడాల్, టాపెంటడాల్, నైట్రాజెపామ్, ప్రెగాబాలిన్, జోల్పిడెమ్, అల్ప్రాజోలం,కోడిన్ కలిగిన దగ్గు సిరప్‌ల విక్రయాలకు సంబంధించిన రికార్డులు,వైద్యుల ప్రిస్క్రిప్షన్లు,సేల్స్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత ఔషధ చట్టాలు, నిబంధనలకు విరుద్ధంగా మందుల విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పిట్ట శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, వైద్యుల చెల్లుబాటు అయ్యే ప్రిస్క్రిప్షన్ తప్పనిసరిగా అవసరమైన నియంత్రిత మందులను నిబంధనల ప్రకారమే విక్రయించాలని మెడికల్ షాపుల యజమానులు, సిబ్బందికి సూచించారు. మందుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, అనధికారికంగా నియంత్రిత లేదా నిషేధిత మందులను విక్రయించడం, సరఫరా చేయడం వంటి చర్యలకు పాల్పడరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పిట్ట శ్రవణ్ కుమార్, నార్కోటిక్/టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ దీకొండ రమేష్, సీఐఎస్ఎఫ్ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ బి.ప్రసాద్ రెడ్డి (ఆర్ఐ),ఎస్ఐ ఆర్.ఎస్.యాదవ్, హెడ్ కానిస్టేబుల్ బి. మురళీకృష్ణ, నార్కోటిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవంబర్ 1న గోదావరిఖని ప్రెస్ భవన్ లో టీయూసీఐ జిల్లా సదస్సు

## కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 16 మన దునియా**

నవంబర్ 1న గోదావరిఖని ప్రెస్ భవన్‌లో నిర్వహించనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) పెద్దపల్లి జిల్లా సదస్సును కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు ఆడెపు శంకర్, గూడూరి వైకుంఠం పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్టీపీసీ ప్రాంతంలో నిర్వహించిన కార్మిక సంఘం సాధారణ సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక చట్టాలు కార్మికుల హక్కులకు భంగం కలిగించేలా ఉన్నాయని విమర్శించారు. పని భారం పెరుగుతున్నప్పటికీ ఉద్యోగ భద్రత కరువైందని, ప్రభుత్వ జీవోల ప్రకారం వేతనాలు అందక కార్మికులు ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, సింగరేణి సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో పాటు బసంత్‌నగర్ ప్రాంతంలోని భవన నిర్మాణ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్మికులకు న్యాయమైన వేతనాలు చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత, మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై చర్చించి, హక్కుల సాధన కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడంలో జిల్లా సదస్సు కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ సదస్సుకు టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు, ఇతర రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు, బసంత్‌నగర్ భవన నిర్మాణ కార్మికులు, ఇతర రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గొల్లపల్లి చంద్రన్న, కలువల రాయమల్లు, గుమ్మడి వెంకన్న, తీగట్ల రాములు, చిలక శంకర్, క్రాంతి, మల్లయ్యతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఘనంగా సుబ్బనపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /అక్టోబర్ 16 మన దునియా**

దసరా పండుగను పురస్కరించుకుని ములకలపల్లి మండలంలోని సుబ్బనపల్లిలో యువత ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కొండ్రు భాస్కర్, దుబ్బ పెద్దబాబు, పద్దం సాగర్ తెలిపారు. మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ సుబ్బనపల్లి గ్రామ చింత చెట్టు సమీపంలో ఈ నెల 17, 18, 19 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ పోటీలు కనులపండువగా జరగనున్నాయి.?ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా సీతారాంపురం సర్పంచ్ కుంజా రవి, పూసుగూడెం సర్పంచ్ భూక్యా ధర్మ, వి.కె. రామవరం సర్పంచ్ వుకే ఆదిలక్ష్మి విచ్చేయనున్నారు. అలాగే ఆహ్వానితులుగా మాజీ పీఏసీఎస్ చైర్మన్ కరుటూరి కృష్ణ, ఆదివాసీ మండల నాయకులు కొండ్రు భాస్కర్ రావు, ఉప సర్పంచ్ దావీద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హై-ఫై వెంకటేశ్వర్లు, కొప్పుల రాంబాబు తదితరులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరచనున్నారు.?గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేలా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచే జట్లకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేయనున్నారు. ప్రథమ బహుమతి సాధించిన జట్టుకు రూ. 5,116, ద్వితీయ బహుమతి సాధించిన జట్టుకు రూ. 3,116 తో పాటు ప్రత్యేకంగా బాల్ నెట్ అందజేయనున్నారు. ?ఈ పోటీలలో కేవలం గ్రామీణ ప్రాంత జట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందని, పోటీలకు సంబంధించిన అన్ని విషయాల్లోనూ కమిటీదే తుది నిర్ణయమని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఇతర వివరాల కోసం లేదా పేర్లు నమోదు చేసుకోవడానికి 8106351523, సాగర్ (7660070905), బాబు (9177916965) నంబర్లలో సంప్రదించాలని కోరారు.



# బొగ్గు గనులపై దుర్గాదేవి మంట పాలన సందర్శించిన బిజెపి నేత సధ్యారాణి

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 16 మన దునియా**

సింగరేణి అర్జీ--1 పరిధిలోని 2ఏ మైన్, ఏరియా వర్క్‌షాప్, ఓసీపీ--5 ప్రాంతాల్లో కొలువుదీరిన దుర్గామాత ఆలయాలను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి బీఎంఎస్ నాయకులతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు, కార్మికులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుర్గామాత నవరాత్రులు భక్తి, ఆధ్యాత్మికతతోపాటు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పవిత్రమైన పర్వదినాలని అన్నారు. సింగరేణి అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని, వారి సంక్షేమం, భద్రతతోపాటు కుటుంబాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య, ముస్కుల భాస్కర్‌రెడ్డి, సారంగపాణి, హరిణ్ పటేల్, 2ఏ మైన్ పిట్ కార్యదర్శి తాట్ల లక్ష్మయ్య, ఏరియా వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి తుమ్మ గట్టయ్య, ఓసీపీ--5 పిట్ కార్యదర్శి పల్లె శ్రీనివాస్, అర్జీ--1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్, మెడ రామ్మూర్తి, సిట్టి శ్రీనివాస్, ఆరెల్లి శ్రీకాంత్, వెంకటేష్, జక్కన బాలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టిపిసి కొత్త ఈ డి కలిసిన ఆర్జీవన్ జనరల్ మేనేజర్

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 16 మన దునియా**

సింగరేణి ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్, ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్అండ్‌టీ) ఫైజ్ తయ్యబ్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. బుధవారం ఎన్టీపీసీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆయనకు మొక్కను బహూకరించారు. ఈ సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి, సింగరేణి నుంచి ఎన్టీపీసీకి బొగ్గు సరఫరా, బొగ్గు నాణ్యత, సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు, సంస్థల మధ్య సమన్వయం, పరస్పర సహకారం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిసింది. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు సరఫరా సజావుగా సాగేందుకు రెండు సంస్థల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేసుకోవాల్సిన అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం.



# ముమ్మరంగా పారిశుద్ధ్యమే బ్లీచింగ్ పౌడర్ పిచికారీ!

## - సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

## - సర్పంచ్ కొర్సా చంద్రలేఖ జోరుగా పారిశుద్ధ్య పనులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /అక్టోబర్ 16 మన దునియా**

గ్రామంలో పారిశుద్ధ్య లోపాలకు తావులేకుండా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ములకలపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ముందస్తు రక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించింది. స్థానిక సర్పంచ్ కొర్సా చంద్రలేఖ ఆదేశాల మేరకు గురువారం గ్రామ పరిధిలోని ప్రధాన వీధులు, మురుగు కాలువలు, నివాస ప్రాంతాల వద్ద పంచాయతీ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్‌ను విస్తృతంగా చల్లారు. ?వర్షాకాలం మరియు వాతావరణ మార్పుల నేపథ్యంలో మురుగు నీరు నిలిచిన ప్రాంతాల్లో దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా క్రిమిసంహారక మందులు, బ్లీచింగ్ పిచికారీ చేయిస్తున్నట్లు పాలకవర్గం తెలిపింది. ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రతి వీధిలోనూ పారిశుద్ధ్య కార్యక్రమాలు క్రమం తప్పకుండా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ?ఈ సందర్భంగా ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ ప్రతినిధులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# మూకమామిడిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## - పాల్గొన్న సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /అక్టోబర్ 16 మన దునియా**

ములకలపల్లి: మండలంలోని మూకమామిడి గ్రామ పంచాయతీ లో బతుకమ్మ వేడుకలను పంచాయతీ పరిధిలో సాయిరాంపురం,గుట్టగూడెం,పాత మూకమామిడి,మొగరలగుప్ప గ్రామాల మహిళలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడి,నృత్యాలు చేసి సందడి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలన్నారు.బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు,సోదరభావానికి నిదర్శనమని,ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని తెలిపారు.ఆడపడుచులంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గౌరమ్మను కోరుకుంటున్నట్లు తెలిపారు.గ్రామంలోని మహిళలంతా కలిసికట్టుగా ఇలాంటి పండుగలను జరుపుకోవడం అభినందనీయమని,తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ వేడుకల్లో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలతో కోలాటం వేసి సందడి చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు సున్నం భద్రమ్మ,కుమారి ,రమాదేవి, వరలక్ష్మి,భవాని,క మల,సున్నం ధమావతి,ఊకె చిట్టెమ్మ,మీడియం,లలిత,చిలకమ్మ,స్వరూప, భద్రమ్మ జయ చిట్టెమ్మ పాపమ్మ రాజమ్మ వెంకటమ్మ నాగమణి లక్ష్మి, తుదితర మహిళలు మరియు గ్రామ పెద్దలు వీరస్వామి,మెచ్చా నాగేష్,పదం పాపారావు,సున్నం రాజులు,కొండ్రు శ్రీను,ఊకె రమేష్,సున్నం భాను తదితరులు పాల్గొన్నారు



మన దునియా
RNI Number TELTEL/2023/85680
Our News Our World
మన అక్షరం - మన ప్రపంచం
శనివారం
అక్టోబర్ 17, 2026

# సింగరేణి కార్మికులకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

## గత పదేళ్ల బీఆర్ఎస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే విమర్శలు: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 16 మన దునియా**

సింగరేణి కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు లేదని, గత పదేళ్ల పాలనలో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు విమర్శలు చేయడం సరికాదని రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. సింగరేణి కార్మికుల పట్ల గత ప్రభుత్వ వైఫల్యాలకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి కార్మికులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గత పదేళ్లలో కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా, ఇప్పుడు వారి సంక్షేమంపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రామగుండం ప్రాంత అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిపై విమర్శలు చేయడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందని రాజ్ ఠాకూర్ తెలిపారు. కార్మికులకు 34 శాతం లాభాల వాటా అందించడం, మారుపేర్ల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం, సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేయడం, డిస్మిస్ అయిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకునే దిశగా నిర్ణయాలు తీసుకోవడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సింగరేణి కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ కేసుల పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలని అన్నారు. కార్మికుల సొంతింటి కలను గత ప్రభుత్వం ఎందుకు సాకారం చేయలేకపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కార్మికులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, కార్మికులకు వాస్తవాలు తెలుసని వ్యాఖ్యానించారు. సింగరేణి ప్రాంత ప్రజల కష్టార్జితంతో సిరిసిల్ల, సిద్దిపేట ప్రాంతాలను అభివృద్ధి చేసి, రామగుండం ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశారని రాజ్




ఠాకూర్ ఆరోపించారు. గత ప్రభుత్వ పాలనలో రామగుండం అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారిని పట్టించుకోని నాయకులు, గోదావరిఖనికి చెందిన ప్యారడైజ్ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల గురించి మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గద్దర్ మరణించినప్పుడు ఆయన అంత్యక్రియలకు కూడా కేటీఆర్ హాజరు కాలేదని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను, వారి త్యాగాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి కుటుంబాల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జీడీకే 11ఎ గనిపై బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్16 మన దునియా**

గోదావరిఖనిలోని జీడీకే 11ఎ గనిపై శుక్రవారం నిర్వహించిన బోనాల వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గని ప్రాంగణంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలతో గని ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో 11ఎ గది ఏజెంట్ చిలుక శ్రీనివాస్ కార్మిక నాయకులు సీతారామయ్య నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సరస్వతీ అమ్మవారి చెంత అక్షర శ్రీకారం

## - సామూహిక కుంకుమార్చనలతో ఆధ్యాత్మిక సందడి

**సూర్యాపేట, నేరేడుచర్ల అక్టోబర్ 16: మన దునియా**




దేవీ శరన్నవరాత్రుల పర్వదినాలను పురస్కరించుకొని శివాజీనగర్‌లో భవానీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక కుంకుమార్చనలు, సరస్వతీ దేవి ప్రత్యేక అలంకరణ, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అమ్మవారి నామస్మరణలు, భక్తి గీతాల నడుమ జరిగిన ఈ వేడుకలతో శివాజీనగర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని సరస్వతీ దేవికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యలకు అధిదేవత అయిన ఆ తల్లి అనుగ్రహంతో చిన్నారుల విద్యాభ్యాసం విజయవంతంగా సాగాలని, ప్రతి ఒక్కరిలో జ్ఞానం, వివేకం, సత్ప్రవర్తన పెంపొందాలని ఆకాంక్షిస్తూ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకువచ్చి సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాసం చేయించడంతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది.అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తిప్రపత్తులతో కుంకుమార్చనలు చేస్తూ కుటుంబాల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సకల శుభాలు కలగాలని అమ్మవారిని



ప్రార్థించారు. భక్తులంతా ఐకమత్యంతో పూజల్లో పాల్గొనడం, సంప్రదాయాలను కొనసాగించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.భవానీ యూత్ సభ్యులు ఉత్సవాలను భక్తులకు అనుకూలంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కాలనీలో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, విద్యా ప్రాముఖ్యతను తెలియజేసేలా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించడం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో శివాజీనగర్ కాలనీవాసులు, మహిళలు, చిన్నారులు, భవానీ యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు. భక్తి, ఐకమత్యం, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఈ వేడుకలు కాలనీలో పండుగ వాతావరణాన్ని నింపాయి.

# మున్సిపల్ కార్యాలయంలో వైభవోపేతంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 16 మన దునియా**

జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో మెప్మా ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వైభవోపేతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మెప్మా ఇన్‌చార్జి టీఎంసీ మల్లీశ్వరి, మెప్మా సిబ్బంది బతుకమ్మ చుట్టూ తిరుగుతూ సంప్రదాయబద్ధంగా "రామ రామ ఉయ్యాలో" అంటూ చప్పట్లతో బతుకమ్మ ఆటలు ఆడారు. మహిళా సంఘాల సభ్యులతో కలిసి చైర్మన్ ప్రశాంత్ కుమార్, కమిషనర్ మల్లికార్జున స్వామి సైతం ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను మరింత సందడిగా మార్చారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వికాస్ , సానిటరీ ఇన్ స్పెక్టర్ ఇల్లందుల రమేష్, కార్యాలయ సిబ్బంది మెప్మా టీఎల్ఎఫ్ ఓబీ కవిత, జ్యోతి, సీఆర్పీలు జ్యోతి, మంజుల, టీఎల్ఎఫ్ ఆర్పీ స్రవంతి, ఆర్పీలు, ఓబీలు తదితరులు పాల్గొన్నారు.



# క్లోరిన్ లీకేజీపై ఎన్టీపీసీలో భారీ స్థాయి మాక్‌డ్రిల్

## వివిధ శాఖల సమన్వయంతో అత్యవసర పరిస్థితులపై సాధన

**జ్యోతినగర్, ఎన్టీపీసీ. అక్టోబర్ 16**

**పెద్దపల్లి జిల్లా మన దునియా**

ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టుల స్టేజ్-1 క్లోరినేషన్ ప్లాంట్‌లో అక్టోబర్ 15న క్లోరిన్ వాయువు లీకేజీపై బహుళ శాఖల సమన్వయంతో భారీ స్థాయి అత్యవసర మాక్‌డ్రిల్ నిర్వహించారు. క్లోరిన్ లీకేజీ కారణంగా పలువురు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నట్లు ఊహాత్మక పరిస్థితిని సృష్టించి, అత్యవసర స్పందన, సహాయక చర్యలు, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని పరీక్షించారు.సమాచారం అందుకున్న వెంటనే సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక విభాగం తొలి స్పందన బృందంగా రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించింది. జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్), సీఐఎస్ఎఫ్ భద్రతా విభాగం, రాష్ట్ర అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ, ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ విపత్తు నిర్వహణ బృందాలు ఈ సాధనలో పాల్గొన్నాయి.ప్రమాదం జరిగినప్పుడు స్పందించే సమయం, బాధితులను రక్షించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, అత్యవసర పరికరాల లభ్యత, వివిధ విభాగాల మధ్య సమాచార మార్పిడి, సమన్వయం వంటి అంశాలను పరిశీలించారు. అన్ని బృందాలు సమన్వయంతో సహాయక, తరలింపు చర్యలు చేపట్టగా మధ్యాహ్నం 12.58 గంటలకు మాక్‌డ్రిల్ ముగిసింది.అనంతరం కమాండెంట్ నవనీత్ కౌర్, జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) మనీష్ అగర్వాల్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న బృందాల కృషిని అభినందించారు. మొత్తం మీద అత్యవసర స్పందన సంతృప్తికరంగా ఉన్నట్లు సమీక్షలో వెల్లడించారు.

**ముందుగా సమావేశ మందిరంలో సాధన**

భారీ స్థాయి మాక్‌డ్రిల్‌కు ముందు ఈడీ, హెచ్ఓపీ (రామగుండం, తెలంగాణ) ఫైజ్ తయ్యబ్ అధ్యక్షతన సమావేశ మందిరంలో ముందస్తు సాధన నిర్వహించారు. ఇందులో జనరల్ మేనేజర్లు, సీఐఎస్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, రాష్ట్ర అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ ప్రతినిధులు, విపత్తు నిర్వహణ బృందంలోని ముఖ్య సిబ్బంది పాల్గొన్నారు. ఊహాత్మక ప్రమాద పరిస్థితుల్లో వివిధ శాఖల బాధ్యతలు, అత్యవసర చర్యలు, పరస్పర సమన్వయంపై చర్చించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే స్పందించడం, సిబ్బంది భద్రతను కాపాడటం, ప్లాంట్ ఆస్తులను రక్షించడం, విపత్తుల నిర్వహణలో వివిధ శాఖల సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సాధన నిర్వహించినట్లు ఎన్టీపీసీ వర్గాలు తెలిపాయి.









మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం

శనివారం
అక్టోబర్ 17, 2026

# పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర సహాయ అధ్యక్షుడిగా అంజన్ కుమార్ ఎన్నిక

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 16 మన దునియా**



నల్లగొండలోని జీఎం గార్డెన్స్‌లో అక్టోబర్ 15, 16 తేదీల్లో నిర్వహించిన పీఆర్‌టీయూటీఎస్ ఆరో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో జ్యోతినగర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గూళ్ల అంజన్ కుమార్ రాష్ట్ర సహాయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, రామగుండం మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులకు, సీనియర్ నాయకులకు అంజన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడంపై విచారణ జరపాలి

- గంభీరావుపేట ఎస్ఐ, సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్

**కరీంనగర్ /అక్టోబర్ 16 మన దునియా**

పత్రికలో వార్తా కథనాలు ప్రచురించిన జర్నలిస్టులను అదుపులోకి తీసుకుని థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్‌రావు డిమాండ్ చేశారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టులు సంపత్, ఎడిటర్ శేఖర్‌లను శుక్రవారం పరామర్శించి, ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ.. గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ వ్యవహారశైలిపై వరుస కథనాలు ప్రచురించినందుకు జర్నలిస్టులపై ప్రతీకార చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం, పోలీసుల అదుపులో చిత్రహింసలకు గురిచేశారనే ఆరోపణలు రావడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఈ ఘటనపై సిరిసిల్ల జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు.

**స్వతంత్ర విచారణకు డిమాండ్...**

పోలీసుల అదుపులో ఉన్న సమయంలో మొబైల్ ఫోన్లు తీసుకోవడంతో కుటుంబ సభ్యులకు సమాచారం ఆలస్యంగా అందిందని బాధితులు పేర్కొన్నారన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఎక్కడెక్కడ దాడులు జరిగాయి? ఎవరు బాధ్యులు? ఎవరి ఆదేశాలతో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి? అనే అంశాలపై స్వతంత్రంగా విచారణ జరపాలని బాపురావు, గాదె కరుణాకర్‌రావు డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన వ్యవస్థలో ఇలాంటి ఆరోపణలకు తావుండకూడదని, గంభీరావుపేట ఎస్ఐతో పాటు బాధ్యులైన పోలీసులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత జర్నలిస్టులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల జర్నలిస్టులకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు నరేష్, శంకర్, సురేష్ తదితరులు ఉన్నారు.



# జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు

**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 16 మన దునియా**

జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న జన్మదినం సందర్భంగా హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ.. ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండటం, ప్రజాసేవలో భాగస్వాములు కావడం నాయకులకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. జమ్మికుంట ప్రాంతంతో అనుబంధం కలిగిన పొనగంటి మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలతో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. మల్లన్న తన జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని, కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని, భగవంతుడి ఆశీస్సులతో ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని వొడితల ప్రణవ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# పాల్వంచలో శ్రీ ధనలక్ష్మి జ్యువెలరీ ఎ/సి మెగా షోరూమ్‌ను ప్రారంభించిన డిసిఎంఎస్ మాజీ చైర్మన్ - కొత్వాల





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ అక్టోబర్ 16 మన దునియా**

పాల్వంచ పట్టణంలోని శాస్త్రి రోడ్ లో ప్రత్యేక హంగులతో నూతనంగా నిర్మించిన శ్రీ ధనలక్ష్మి జ్యూయలరి ఎ/సి మెగా షోరూమ్ ను డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. గత 18 సంవత్సరాలుగా భజన మందిరం రామాలయం ఎదురుగా నిర్వహిస్తున్న గోల్డ్ షాప్‌ను కొత్త హంగులతో నిర్మించి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం అశ్వాపురం ఓం ఆది పరాశక్తి నారాయణ్ సిద్ధిని పీఠం వారిచే త్రీ శక్తి అమ్మవార్ల మంగళపూజ రథయాత్ర నిర్వహించారు. షోరూమ్ యజమాని ఎల్. రామ్‌కు శుభాకాంక్షలు, అభినందనలు కొత్వాల తెలిపారు.

**వినియోగదారులకు మేలిమి బంగారం సరసమైన ధరలకు విక్రయించాలి --- కొత్వాల**

వినియోగదారులకు వెండి మేలిమి బంగారాన్ని, సరసమైన ధరలకు విక్రయించాలని కొత్వాల అన్నారు. జ్యూయలరి షోరూమ్ యజమాని ఎల్. రాముకు మంచి అనుభవం ఉందని అన్నారు. ఈ సందర్భంగా వందలాది మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నరాటి ప్రసాద్ వై. వెంకటేశ్వర్లు, సందు ప్రభాకర్, బూసి శ్రీను, బందిలి వెంకటనారాయణ, ఎన్.పి. నాయుడు, మల్లేష్ నాయుడు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగరంలో పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 16 మన దునియా**

రామగుండం నగరంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు. రామగుండం, లింగాపూర్ రహదారి నిర్మాణ పనులు, రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిర్వహణ, 36వ డివిజన్‌లో జరుగుతున్న జీవో 76 దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాల, శారదానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రామగుండం--లింగాపూర్ రహదారి నిర్మాణ పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, నీటి పైపులైన్లను త్వరితగతిన మార్చేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు జనవరి 15 నాటికి పూర్తి చేయాలి...**

రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న నూతన ఆసుపత్రి భవన పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనులను వేగవంతం చేసి జనవరి 15 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నూతన ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించే దిశగా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

**నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి...**

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల భవన పనులను పరిశీలించి, నిర్మాణ పనుల్లో వేగం పెంచి ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన వనరులను సమకూర్చుకొని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**జీవో 76 దరఖాస్తుల పరిశీలన అక్టోబర్ 25లోగా పూర్తి చేయాలి...**

రామగుండం 36వ డివిజన్‌లో జరుగుతున్న జీవో 76 దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దరఖాస్తుల సంఖ్యను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించడంతో పాటు, సంబంధిత భూములు సింగరేణి సంస్థకు చెందినవా లేదా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి...**

రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలోని సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉన్నందున శస్త్రచికిత్సల సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రజలు శస్త్రచికిత్సల కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

**అదనపు తరగతి గదుల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి...**

రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, శారదానగర్‌లోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు తరగతి గదుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో ం+మీా×ణజ అధికారి విశ్వప్రసాద్,ం+జుఔ×ణజ ఏఈ రమేష్, ఈఈ రామకృష్ణ, అదనపు డీఆర్డీఏ అధికారి రవీందర్, డీఈ ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి నవరాత్రుల్లో మహా అన్నదానం విజయవంతం

**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 16 మన దునియా**

పట్టణంలోని గణేష్ నగర్ 24వ వార్డులో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఠాకూర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో అన్నదాన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, మార్కెట్ కార్యదర్శి మల్లేశం, జమ్మికుంట పోస్టాఫీస్ మేనేజర్ యు. మహేందర్, జిల్లా నాయకులు దొంతుల రాజ్ కుమార్, ఠాకూర్ రాకేష్, ఠాకూర్ సచిన్, సుశాంత్ తదితర పట్టణ నాయకులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పోలీసు సిబ్బంది, మీడియా ప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, భక్తులు, అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి సహకారం, ప్రోత్సాహం, అభిమానంతోనే మహా అన్నదాన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATEHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST-506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATEHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST-506349. TELANGANA STATE, TITEL-code: RNI NUMBER; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com